ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 05-01-2026 సంపుటి : 1 సంచిక :199 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



### మూడో ప్రపంచ తెలుగు మహాసభలు

# ప్రారంభం

- ఆంధ్ర సారస్వత పరిషత్తు తరఫున మూడోసారి ప్రపంచ మహాసభలు నిర్వహిస్తున్నాం
- రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రాచీన భాష తెలుగు...
- నన్నయ్య, తిక్కన, ఎర్రన వంటి వారు తెలుగు భాషకు పట్టం కట్టారు
- ఎన్టీఆర్, రామోజీరావు తెలుగుకు గుర్తింపు తెచ్చిన వారిలో ప్రముఖులు

2లో

**గుంటూరు:** మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో ప్రారంభమయ్యాయి. అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చన నడుమ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, విశ్వయోగి విశ్వంజీ, ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది.





### తెలుగు కేవలం భాష కాదు..

## మన జీవన విధానం

**: అయ్యన్నపాత్రుడు**

**గుంటూరు:** మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. తెలుగు కేవలం భాష కాదని.. మన జీవన విధానమని పేర్కొన్నారు. "పిల్లల కోసం తల్లులు ఇప్పుడు చందమామ పాటలు పాడట్లేదు. పిల్లలకు సెల్‌ఫోన్ ఇచ్చి అన్నం తినిపిస్తున్నారు. తెలుగు విశిష్టతను మన పిల్లలకు చెప్పాలి. పల్లెల్లో కూడా ఇప్పుడు తెలుగు కనుమరుగవుతోంది. సంక్రాంతి, ఉగాది తదితర పండగలకు పునర్‌వైభవం తీసుకురావాలి. తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాలకు విస్తరింపజేసిన ఘనత ఎన్టీఆర్‌ది. ఎన్టీఆర్ ఒకే సినిమాలో మూడు పాత్రలు పోషించి మెప్పించారు. ఇప్పటి సినిమాల్లో గ్రాఫిక్స్ తప్ప ఏమున్నాయి? ఆంగ్లం అవసరమే కానీ.. మాతృభాషను మరవకూడదు. తెలుగు భాష కోసం ఏం చేయాలో సభల్లో చర్చించండి. ఈ సభలో కార్యాచరణ చూపితే.. దాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయిస్తాను" అని అయ్యన్న అన్నారు.

# ఏపీలో పెట్టుబడుల ఊపు..!!


**కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభం**

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టం**

## పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది

- దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త
- ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇది
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు
- ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టాం
- రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చాం
- ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు
- విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..ప్రభుత్వ బృందం చేసిన కృషి ప్రశంసనీయం
- ఇది విజయానికి ముగింపుగా కాకుండా.. భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దాం
- పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టింది : చంద్రబాబు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని పేర్కొన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన.. ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి



ముగింపుగా కాకుండా.. భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని వెల్లడించారు.

### కొండగట్టు నాకు...

# పునర్జన్మనిచ్చింది

**రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ**

- "అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి
- గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి
- నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది
- దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు
- తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది
- ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్





**మల్యాల:** ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ. 35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. "అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది" అని అన్నారు. కార్యక్రమంలో తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### తెలుగు భాష వల్ల మనకు...

# ఓ గుర్తింపు

**మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో అట్టహాసంగా కొనసాగుతున్నాయి**

- ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు
- మనిషికి పుట్టుకతోనే మాతృబంధం, భాషాబంధం ఏర్పడతాయి
- భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు...
- ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది
- మనందరం భాష వల్ల బంధువులం. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు ఉంది
- అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి
- జిల్లాస్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి : జస్టిస్ పి.శ్రీనరసింహ

2లో

**గుంటూరు:** మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో అట్టహాసంగా కొనసాగుతున్నాయి. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగించారు. "ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. మనిషికి పుట్టుకతోనే మాతృబంధం, భాషాబంధం ఏర్పడతాయి. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది. మనందరం భాష వల్ల బంధువులం. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు ఉంది. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి. జిల్లాస్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తె



లుగులో జరగాలి."అని ఆకాంక్షించారు.

**ప్రముఖులంతా మాతృభాషలోనే చదివారు: లక్ష్మీనారాయణ**

"ఐదో తరగతి వరకు మాతృభాషలోనే

# 'హిందూ పోలీస్ అధికారిని సజీవ దహనం చేశాం..'

## పోలీసు స్టేషన్‌లోనే ఒప్పుకున్నాడు..

**పోలీస్ స్టేషన్‌లో పోలీసులను బెదిరించడం, గతంలో ఓ హిందూ అధికారిని చంపినట్లు ఒప్పుకోవడం బంగ్లాదేశ్‌లో చట్టవ్యవస్థ కుప్పకూలిన దృశ్యాలకు వైరల్ వీడియో నిదర్శనంగా మారింది. నిషేధిత ఛాత్రలీగ్ నేతను విడుదల చేయాలంటూ SAD నాయకులు పోలీసులపై ఒత్తిడి తెచ్చి చివరకు అతడిని విడిపించుకోవడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది.**

బంగ్లాదేశ్‌లో పోలీస్, రక్షణ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలినట్లుగా చూపించే ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తూర్పు బంగ్లాదేశ్‌లోని హబిగంజ్ జిల్లా శయేస్టాగంజ్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. శుక్రవారం మధ్యాహ్నం.. గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చడంలో కీలక పాత్ర పోషించిన 'యాంటీ డిస్క్రిమినేషన్ స్టూడెంట్ మూవ్‌మెంట్' (రాాణ) నాయకులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి అధికారులను బెదిరించారు. నిషేధిత ఛాత్రలీగ్‌కు చెందిన మాజీ నాయకుడు ఎనాముల్ హసన్ అలియాస్ నయన్‌ను విడుదల చేయాలంటూ పోలీసులపై ఒత్తిడి తెచ్చారు. ఈ సందర్భంగా రాాణ హబిగంజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహదీ హసన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. గత ఏడాది ఆగస్టులో జరిగిన ఆందోళనల సమయంలో బానియాచాంగ్ పోలీస్ స్టేషన్‌ను తగులబెట్టామని, హిందూ పోలీస్ అధికారి సంతోష్ చౌదరీని సజీవదహనం చేశామని పోలీస్ స్టేషన్‌లోనే గర్వంగా చెప్పడం కలకలం రేపింది. వైరల్ వీడియోలో.. శయేస్టాగంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ అబుల్ కలాం సహా ఇతర పోలీసు సిబ్బంది ఎదుట రాాణ నాయకులు కూర్చుని బెదిరింపులకు దిగడం కనిపిస్తుంది. "ఈ ప్రభుత్వాన్ని మేమే తీసుకొచ్చాం. అయినా మా వాళ్లను అరెస్టు చేస్తారా?" అంటూ మహదీ హసన్ వ్యాఖ్యానించాడు. ఎనాముల్ హసన్‌ను అరెస్టు చేసిన ధైర్యం పోలీసులకు ఎలా వచ్చిందని ప్రశ్నించాడు. 2024 ఆగస్టు 5న జరిగిన హింసాత్మక ఘటనల్లో బానియాచాంగ్ పోలీస్ స్టేషన్‌పై దాడి జరిగి, సబ్‌ఇన్‌స్పెక్టర్ సంతోష్ చౌదరీ హత్యకు గురయ్యారు.



అనంతరం ఆయన మృతదేహాన్ని చెట్టుకు వేలాడదీసిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అదే రోజు షేక్ హసీనా దేశం విడిచి భారత్‌కు పారిపోయారు. ఆ తరువాత దేశవ్యాప్తంగా అల్లర్లు, దహనాలు, లూటీలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా హిందువులపై దాడులు, ఆలయాల ధ్వంసం జరిగినట్లు నివేదికలు వెల్లడించాయి. ఈ ఘటనపై సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. "పోలీస్ స్టేషన్‌లో కూర్చొని పోలీసులనే బెదిరించే స్థాయికి నేరస్తులు చేరితే× అది కొత్త బంగ్లాదేశ్‌నా?" అంటూ జర్నలిస్ట్ రచయిత సహిదుల్ హసన్ ఖోకోన్ ప్రశ్నించారు. భారత సైన్య మాజీ అధికారి కల్నల్ మయాంక్ చౌబే (రిటైర్డ్) కూడా చట్టం భయానికి లోబడి పనిచేయకపోతే రాష్ట్రం కూలిపోయినట్లేనని వ్యాఖ్యానించారు. మొత్తంగా.. పోలీస్ స్టేషన్‌లోనే నేరాలకు బహిరంగంగా ఒప్పుకొని బెదిరింపులకు దిగిన ఈ ఘటన బంగ్లాదేశ్‌లో చట్టవ్యవస్థ పరిస్థితిపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిషేధిత ఛాత్రలీగ్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నాడన్న ఆరోపణలపై ఎనాముల్ హసన్‌ను పోలీసులు గురువారం అర్ధరాత్రి అతడి నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే 'యాంటీ డిస్క్రిమినేషన్ స్టూడెంట్ మూవ్‌మెంట్' (రాాణ) నేతలు శయేస్టాగంజ్ పోలీస్ స్టేషన్ ఎదుట గుమిగూడి అతడిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ వర్గాల ప్రకారం.. ఎనాముల్ హసన్ 2023లో శయేస్టాగంజ్ సదర్ యూనియన్ ఛాత్రలీగ్ ఉపాధ్యక్షుడిగా పనిచేశాడు. అయితే రాాణ నేతలు మాత్రం 2024 జూలైలో జరిగిన ఉద్యమంలో హసన్ చురుకుగా పాల్గొన్నాడని, గతంలో ఛాత్రలీగ్‌తో అనుబంధం ఉండటం నేరంగా పరిగణించరాదని వాదించారు. ఈ విషయాన్ని ఢాకాకు చెందిన 'ప్రోథమ్ ఆలో' పత్రిక వెల్లడించింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో హబిగంజ్ సదర్ సర్కిల్ అదనపు ఎస్పీ షహీదుల్ ఇస్లాం జోక్యం చేసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం సుమారు 3.30 గంటలకు ఎనాముల్ హసన్‌ను పోలీసులు విడుదల చేశారు. విచారణలో అతడిపై నేరపూరిత ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటన బంగ్లాదేశ్‌లో చట్టం, న్యాయం వ్యవస్థ పనితీరుపై మరోసారి తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఫిబ్రవరిలో కీలక ఎన్నికలకు దేశం సిద్ధమవుతున్న వేళ.. హింస, దహనాలు, దోపిడీలు, హత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవలి నెలల్లో ఇస్లామిస్ట్‌ల చేతుల్లో పలువురు హిందూ మైనారిటీలు హతమయ్యారు. అయితే యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఇవన్నీ అతిశయోక్తులేనని కొట్టిపారేస్తోంది.

# రోజూ జామపండు తింటే ఏమవుతుంది..

**ప్రకృతి ప్రసాదించిన పండ్లలో జామపండు ఒక అద్భుతమైన వరం. తక్కువ ధరలో దొరికే ఈ పేదవాడి యాపిల్‌లో ఉండే పోషకాలు ఖరీదైన పండ్లకు ఏమాత్రం తీసిపోవు. నిత్యం జామను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.**



**గుండెకు పదిలం:** జామ పండులో ఉండే పొటాషియం, కరిగే ఫైబర్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. అలాగే రక్తపోటును నియంత్రించడం ద్వారా గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుంది.

**క్ష్మలకు ఒక వరం:** చాలామంది మహిళలు ఎదుర్కొనే ఋతుక్రమ సమస్యలకు జామ ఒక సహజ పరిష్కారం. జామ ఆకుల సారం లేదా పండులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నెలసరి సమయంలో వచ్చే తీవ్రమైన కడుపు నొప్పిని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

**జీర్ణక్రియ మెరుగు:** నేటి కాలంలో ఆహారపు అలవాట్ల వల్ల మలబద్ధకం సర్వసాధారణమైంది. జామపండులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేసి, పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ప్రతిరోజూ జామను తీసుకుంటే మలబద్ధకం సమస్య శాశ్వతంగా దూరమవుతుంది.

**రోగనిరోధక శక్తి:** నారింజ పండు కంటే జామలో విటమిన్ సి రెట్టింపు ఉంటుంది. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి వైరస్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన జలుబు, దగ్గు దరిచేరకుండా చూస్తుంది.

**మెరిసే చర్మం మీ సొంతం:** జామలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. విటమిన్ సి చర్మానికి మంచి మెరుపును ఇస్తుంది. ఇది చర్మంపై ఉండే మచ్చలను తగ్గించి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. జామపండులో క్యాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. ఇది తిన్న తర్వాత కడుపు నిండుగా అనిపించి, అనవసరమైన ఆకలిని తగ్గిస్తుంది. అంతేకాకుండా జామలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను అకస్మాత్తుగా పెరగనివ్వదు. ఇందులో ఉండే విటమిన్ ఏ కంటి చూపును మెరుగుపరచడంలో తోడ్పడుతుంది.

## మూడో ప్రపంచ తెలుగు మహాసభలు

# ప్రారంభం

**(మొదటిపేజి తరువాయి)** ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన రామోజీరావు హస్తకళల ప్రాంగణంలో తెలుగు భాష ప్రాచీనత్వాన్ని ప్రస్ఫుటించేలా పురాతన సాహిత్యం, ప్రాచీన నాణేలు, తెలుగు సంప్రదాయ వంటకాలు సందడి చేయనున్నాయి. సాయంత్రం ఏర్పాటు చేసిన ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరు కానున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి. హెచ్. మానవేంద్రనాథ్ రాయ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విశ్వహిందీ పరిషత్తు సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొననున్నారు.



**తెలుగు మాకు మమకార భాష...** ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మహాసభలకు అధ్యక్షత వహించి మాట్లాడారు. "తెలుగు భాష ప్రభుత్వానికి అధికార భాష, మాకు మాత్రం మమకార భాష. ఆంధ్ర సారస్వత పరిషత్తు తరఫున మూడోసారి ప్రపంచ మహాసభలు నిర్వహిస్తున్నాం. రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రాచీన భాష తెలుగు. నన్నయ్య, తిక్కన, ఎర్రన వంటి వారు తెలుగు భాషకు పట్టం కట్టారు. ఎన్టీఆర్, రామోజీరావు తెలుగుకు గుర్తింపు తెచ్చిన వారిలో ప్రముఖులు" అని కొనియాడారు.

# తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు

**(మొదటిపేజి తరువాయి)** చదవాలని జాతీయ విద్యా విధానం చెబుతోంది. నాకు తెలుగు బాగా వచ్చు కాబట్టే ఐదు భాషాలు నేర్చుకున్నా. ప్రపంచంలో వివిధ రంగాల ప్రముఖులు వారి మాతృభాషలో చదువుకున్నారు. ఇంగ్లీష్ వల్లే ఉద్యోగాలు రావు. విషయ పరిజ్ఞానం ఉంటే వస్తాయి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై దృష్టి పెట్టాలి" అని పూర్వ జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు.

## సాంకేతిక లోపంతో ఖాతాలో

# రూ.40 కోట్లు..!!

### నిమిషాల్లో రూ.1.75 కోట్ల లాభం

సాంకేతిక లోపం వల్ల ఓ ట్రేడర్ ఖాతాలో రూ.40 కోట్లు వచ్చి పడ్డాయి. ఆ డబ్బును అతడు స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టగా 20 నిమిషాల్లో ఏకంగా రూ.1.75 కోట్ల లాభం వచ్చింది. అయితే అనుకోకుండా అతడి ఖాతాలో జమ అయిన తమ డబ్బుతో ట్రేడర్ లాభాలు పొందినట్లు ఆరోపిస్తూ.. కోటక్ సెక్యూరిటీస్ (ఖశ్ఞిఎ రావఎబతీఈఅవం) కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది.



**అసలేమయ్యిందంటే?...** 2022లో కోటక్ సెక్యూరిటీస్‌లో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల ఓ స్టాక్ ట్రేడర్ ఖాతాలో కోటక్‌కు చెందిన రూ.40 కోట్లు జమయ్యాయి. ఈ డబ్బును ట్రేడర్ స్టాక్స్‌లో పెట్టడంతో కేవలం 20 నిమిషాల్లోనే అతడికి రూ.1.75 కోట్ల లాభం వచ్చింది. అనంతరం తమ వ్యవస్థలో తప్పిదాన్ని గుర్తించిన కోటక్ సెక్యూరిటీస్ ట్రేడర్‌ను సంప్రదించడంతో కొంతకాలం తర్వాత అతడు కోటక్ నుంచి జమ అయిన రూ.40 కోట్లను తిరిగి ఇచ్చాడు. అయితే రూ.40 కోట్లతో పాటు వాటిని స్టాక్స్‌లో పెట్టి ఆర్జించిన రూ.1.75 కోట్ల లాభాన్ని కూడా తమకే ఇవ్వాలని కోటక్ డిమాండ్ చేసింది. అందుకు అతడు అంగీకరించకపోవడంతో ఇరువర్గాలు బాంబే హైకోర్టును ఆశ్రయించాయి. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం స్టాక్ ట్రేడర్ కోటక్ సెక్యూరిటీస్ నుంచి వచ్చిన డబ్బుతో సంపాదించిన రూ. 1.75 కోట్ల లాభం అతడికే చెందుతుందని తీర్పునిచ్చింది. దీనివల్ల సంస్థకు ఎలాంటి నష్టం కలగలేదని.. ఇది అన్యాయంగా సంపాదించిన డబ్బు కూడా కాదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ట్రేడర్ సొంత రిస్క్‌పై స్టాక్స్‌లో పెట్టినందువల్ల లాభం కూడా అతడికే సొంతమవుతుందని తెలిపింది. విచారణలో భాగంగా ట్రేడర్ తమ డబ్బుతో సంపాదించిన మొత్తాన్ని తమకు ఇచ్చేస్తే అతడికి రూ.50 లక్షలు ఇస్తామని కోటక్ సెక్యూరిటీస్ ఆఫర్ ఇవ్వగా అందుకు అతడు తిరస్కరించాడు. ఈ కేసుపై తదుపరి విచారణను ఫిబ్రవరి 4కు వాయిదా వేస్తున్నట్లు బాంబే హైకోర్టు వెల్లడించింది.

## మావోయిస్టు అగ్రనేత దేవా

# లొంగుబాటు..

### భారీగా ఆయుధాలు, నగదు స్వాధీనం: డీజీపీ

**హైదరాబాద్:** మావోయిస్టు అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు



అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. "దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్‌ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, ఛేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అందా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అద్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 శ్రీఎస్త్ర, యూఎస్ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయుధం కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాధీనం చేసుకున్నాం. రాా= 8, నాలుగు బ్యారేల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, మిగతా సభ్యులకు రూ.లక్ష రివార్డు ఉంది. రూ.1.80 కోట్ల రివార్డు లొంగిపోయిన మావోయిస్టులకు అందిస్తాం. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ సమాచారం ప్రకారం ప్రస్తుతం తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మిగిలి ఉన్నారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని కోరుతున్నాం" అని డీజీపీ తెలిపారు.

## డ్రగ్స్ కేసులో జమ్మలమడుగు

# ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్

**హైదరాబాద్:** డ్రగ్స్ తీసుకుంటూ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి పోలీసులకు చిక్కారు. నార్సింగ్‌లో కొందరు డ్రగ్స్



తీసుకుంటున్నట్లు సమాచారం తెలుసుకున్న ఈగల్ టీమ్, నార్సింగి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. సుధీర్‌రెడ్డితో పాటు మరొకరికి డ్రగ్స్ పరీక్ష చేయగా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో సుధీర్‌రెడ్డిని అరెస్టు చేసి డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# హైదరాబాదీలకు గుడ్‌న్యూస్.. ఇక కలుషిత నీటి సమస్యే ఉండదు..!

**హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో జలమండలి ప్రత్యేక కార్యచరణ రూపొందించింది. కలుషిత నీటి సరఫరాను అరికట్టడానికి కాలం చెల్లిన పైప్‌లైన్‌లను గుర్తించి, రెండు నెలల్లో మార్చాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రోబోటిక్ టెక్నాలజీతో లీకేజీలు, కలుషితాన్ని గుర్తించి, హైదరాబాద్‌ను వాటర్ పొల్యూషన్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.**

హైదరాబాద్ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, స్వచ్ఛమైన నీటిని అందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేట్టారు జలమండలి అధికారులు. కలుషిత నీరు సరఫరాతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్‌ను వాటర్ పొల్యూషన్ ఫ్రీ సిటీగా తీర్చి దిద్దడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేశారు. కలుషిత నీరు ఫిర్యాదులను 'జీరో'కు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎండీ అశోక్ రెడ్డి సంబంధిత అధికారులతో శనివారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వివిధ కారణాలతో ప్రతినిత్యం కలుషిత నీరు ఫిర్యాదులు నమోదు అవుతాయని, వెంటనే అధికారులు స్పందించి.. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అయితే, ఎంసీసీకి అందే కలుషిత నీరు ఫిర్యాదులు ఏయే ప్రాంతాల నుంచి అధికంగా వస్తున్నాయో వివరాలను సేకరించి.. సమస్య మూలాలను విశ్లేషించాలని అధికారులను




ఆయన సూచించారు. అలాగే.. డివిజన్ వారీగా కాలం చెల్లిన పైపు లైన్ల వివరాలు, కలుషిత నీరు నమోదయ్యే ఫిర్యాదుల ఆధారంగా, ఒకటి కంటే ఎక్కువ సార్లు ఫిర్యాదులు అందే ప్రాంతాల్లో పైపు లైన్ల వివరాలను సేకరించాలని తెలిపారు. ఆ ప్రాంతాల్లో పైపు లైన్ల పటిష్టతను అంచనా వేసి మార్చడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వీటితోపాటు, కాలం చెల్లిన పైపు లైన్ల స్థానంలో కొత్త పైపు లైన్ల నిర్మాణం చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తి చేయడానికి సరైన కార్యాచరణ వెంటనే సమర్పించాలన్నారు. రానున్న రెండు నెలల్లో పైప్ లైన్ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. దానికి సంబంచిన కొత్త పైప్ లైన్ నిర్మాణ పనుల అంచనాలు వెంటనే సమర్పించి ఆమోదం పొందాలని సూచించారు. కలుషిత నీటిని గుర్తించి, లీకేజీలు అరికట్టడానికి సరికొత్త రోబోటిక్ టెక్నాలజీతో పనిచేసే పొల్యూషన్స్ ఐడెంటిఫికేషన్ మెషిన్ ను ఇప్పటికే జలమండలి అందుబాటులోకి తీసుకొచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఎండీ వివరించారు. దీన్ని పైప్ ఇన్ స్పెక్షన్ కెమెరా సిస్టం అని కూడా అంటారని.. దీని ద్వారా కలుషిత నీటి సరఫరా, లీకేజీలను త్వరగా గుర్తించి సమస్యలను పరిష్కరించ వచ్చని తెలిపారు. దీని వల్ల ఇక హైదరాబాద్ నగరంలో కలుషిత నీటి సమస్య ఉండదని స్పష్టం చేశారు.

# రైతు శ్రేయస్సు కు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**– ఎరువుల గోడౌన్ ను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు.**

**బాపట్ల జనవరి 4 గాయత్రి వార్తలు**

భట్టిప్రోలు :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు శ్రేయస్సుకు కట్టుబడి ఉన్నదని రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జి డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఎరువుల గోదామును ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జి డి సి ఎం ఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు లు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు జీడీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరి గోపాల్ అధ్యక్షత వహించారు.




ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉండడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొన్నారు.ఈ గోదాము ద్వారా భట్టిప్రోలు మండలంలోని రైతులకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉంటాయన్నారు. అదేవిధంగా అవసరానికి మించి యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు సమతుల్యంగా ఎరువుల వినియోగం చేయాలని రైతులకు ఆయన సూచించారు రైతుల సంక్షమ లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు వ్యవసాయ రంగానికి దిశా నిర్దేశంగా నడుస్తుందని హరిబాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ జయ వెంకట పూర్ణ కుమారి, వైస్ చైర్మన్ అమ్మిశెట్టి రమేష్,భట్టిప్రోలు సూరేపల్లి పిఏసిఎస్ చైర్ పర్సన్ లు పరుచూరి రమేష్, గోవర్ధనగిరి సుధాకర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, నాయకులు శేషుబాబు కరుణ శ్రీనివాసరావు, దినకర్ బాబు, వేములపల్లి జగన్నాథరావు,భట్టిప్రోలు మండల కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు సంబంధిత రైతులు స్థానిక ప్రజలు
అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా కుక్కునూరు టీడీపీ. మండలఅధ్యక్షలుగా ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు )రెండవ సారి.నియమించిన. టీడీపీ అధిష్టానం.

**గాయత్రి వార్తలు**



ఈ సందర్బంగా. టీడీపీ. కార్యకర్తలు. జనసేన. బిజెపి. కూటమి నాయకులు. ఆనందత్సవ ర్యాలీ నిర్వహించరు. ఈ సందర్బంగా నాగు. మాట్లాడు తు నా సేవలను గుర్తించి. నన్ను రెండో సారి మండలఅధ్యక్షలు నియమించిన.ముఖ్యమంత్రి. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి.ఈ శాఖ మంత్రి నారలోకేష్ బాబు గారికి ఏలూరు ఎంపీ. పుట్ట మహేష్ గారికి. బడేటి రాధ కృష్ణగారికి గన్ని విరాంజనేయులు గారికి.పల్ల శ్రీనివాస్ గారికి. చింతమనేని ప్రభాకర్ గారికి.బోరగం శ్రీనివాస్ గారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిబ్రవరి 7,8 న కొండవీడు ఫెస్ట్

**– జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా.**

**ఫిరంగిపురం జనవరి 4 గాయత్రి వార్తలు**



రెండు రోజులపాటు ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహణకు ఏర్పాట్లు కొండవీడు ఉత్సవం నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల సమీక్ష చేపట్టారు. ఫిబ్రవరి 7,8 న కొండవీడు ఫెస్ట్ ఉత్సవాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని క్యాంపు కార్యాలయంలో ఃకొండవీడు ఫెస్ట్ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షంచారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ సిపిఐ పార్టీ: మునగోటి శ్రీనివాసరావు.

**క్రోసూరు జనవరి 4 గాయత్రి వార్తలు**

బడుగు బలహీన వర్గాల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. క్రోసూరు మండల పరిధిలోని పీసపాడు బీసీ కాలనీలో సిపిఐ శాఖ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సిపిఐ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ1925 డిసెంబర్ భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని వంద సంవత్సరాల శతాబ్ద వారోత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా పండగ వాతావరణం లో వేడుకలు



నిర్వహించుకోవడం శుభ పరిణిమన్నారు. తెలంగాణ సాయుధ భూమికోసం భుక్తి కోసం కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని శ్రీనివాసరావు అన్నారు. అలాగే పోతుగంటి నాగేశ్వరరావు, నియోజవర్గ రైతు సంఘం అధ్యక్షలు కంచేటి పెద్దబ్బాయి మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షన సిపిఐ జెండా పోరాటం నిర్వహిస్తుందని వారు గుర్తు చేశారు. జనవరి 18వ తారీఖున ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది వేడుకలకు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆకుల శ్రీనివాసరావు , పీర్లపాటి శివుడు, చామంతి పూడి పాండు,మహిళా కార్యదర్శి యాదగిరి శకుంతల, ఆనందు లక్ష్మ, పిచ్చమ్మ, పోపిరి సత్యనారాయణ, క్రోసూరు పట్టణ సిపిఐ కార్యదర్శి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించాలి.

**గుంటూరు: జనవరి 4 గాయత్రి వార్తలు**



ఏటి అగ్రహారం 13వ లైన్, గిరిజన వసతి గృహంలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్ అన్నారు. ఆదివారం వసతి గృహాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార అందించాలని మంచినీటి వాటర్ ప్లాంట్ మరమత్తులు చేయించాలని తెలిపారు. స్నానాలు చేసుకునేందుకు ఉప్పు కావడంతో ఒళ్లంతా దురదలు,దద్దులు ఏర్పడుతున్నాయని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు నగదు చెల్లించి మంచినీరు కొనుగోలు చేసుకుని స్నానాలు చేసుకునే పరిస్థితి గిరిజన వసతి గృహంలో నెలకొంది అన్నారు. వార్డెన్ కు చెప్పినప్పటికీ ఫలితం శూన్యం అన్నారు. వసతి గృహంలో విద్యార్థుల కోసం వరానికి ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని,ప్రభుత్వం ఆలోచన చేయాలి అన్నారు. విద్యార్థులతో కలిసి వార్డెన్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

# పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ జాస్తి

ఈ రోజున పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మ దినోత్సవం సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం ఇచ్చి శు భాకాంక్షలు తెలియజేసి శిరిడి సాయినాధుని చిత్రపటాన్ని బహుకరించిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ )జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, పెద మద్దూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొదిలె శ్రీనివాసరావు, అమరావతి పెద మద్దూరు సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు పొదిలి మదన్ మోహన్ (బుజ్జి),పెదమద్దూరు పిఎసిఎస్ పర్సన్ పొదిలి సాంబశివరావు , తెలుగుదేశం పార్టీ నాయకులు యడ్లపల్లి జగదీష్ ( జగన్), పర్చూరి నాగయ్య,అత్తోట జార్జి తదితరులు 75 తాళ్లూరులోని టీటీడీ కల్యాణ మండపంలో భాష్యం ప్రవీణ్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే వినూత్నంగా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పేరుతో చేపట్టిన కార్యక్రమం గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ



ముందుకు వెళుతున్నారు అన్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు వస్తున్నాయన్నారు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తున్నారన్నారు

# ఘనంగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పుట్టిన రోజు వేడుకలు.

**పెదకూరపాడు జనవరి 4 గాయత్రి వార్తలు**



మండలంలోని 75 తాళ్లూరులో ఘనంగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పుట్టిన రోజు వేడుకలునిర్వహించారు. వేడుకలో పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులుపాల్గొన్నారు.పరస నుండి 75 తాళ్లూరు వరకు భారీ ర్యాలీతో ఎమ్మెల్యేక కూటమి శ్రేణులు స్వాగతం పలికారు.మార్గం పొడవునా ఎమ్మెల్యేని గజమాలలతో నాయకులు.కూటమి శ్రేణులు సత్కరించారు.ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు.నియోజకవర్గ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా నరసింహారావు

**అమరావతి జనవరి 4 గాయత్రి వార్తలు**

బిజెపి పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా అమరావతి మండల పరిధిలోని ముత్తాయపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త నారాయణదాసు. నరసింహారావు ఎన్నికైనారు. గత కొన్ని సంవత్సరాలుగా బిజెపిలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ బిజెపి సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ నిర్వహించే అన్ని



కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పనిచేస్తున్న నరసింహ రావును గుర్తించి పార్టీ జిల్లా నాయకత్వం కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర పార్టీ నాయకులకు, జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులునాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ మోర్చా పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యునిగా జిల్లాలో బీసీ సామాజిక వర్గాలలో పార్టీ బలోపేతానికి శాయ శక్తుల కృషి చేస్తానని నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా నరసింహారావు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి అభినందించారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రాంబాబు

**నరసరావుపేట జనవరి 4 గాయత్రి వార్తలు**




పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ని నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ టు సిటిజన్స్ కన్స్యూమర్స్ ఇంప్లిమెంట్ సొసైటీ వైస్ చైర్మన్ రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, జ్ఞాపికను అందజేశారు. ప్రజా సమస్యలపై పోరాడే సమాజ సేవకులు మీరని రాంబాబుని అభినందించారు.



## ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న మృణాల్..
# బుట్ట సర్దాల్సిందేనా?

హిందీ టీవీ సీరియల్ నటిగా కెరియర్ ఆరంభించి, ఆ తర్వాత నటిగా గుర్తింపు సొంతం చేసుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో.. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నేరుగా తెలుగులో నటించిన తొలి చిత్రం సీతారామం. ఈ సినిమాలో సీత పాత్రలో చాలా అద్భుతంగా ఒదిగిపోయి నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో మొదటి సినిమానే అయినా.. ఆ సినిమాలోని పాత్రతో తెలుగువారి హృదయాలను దోచుకుంది.పైగా తెలుగు ఆడియన్స్ ఈమెను ఓన్ చేసుకున్నారు. తర్వాత నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో కూడా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా కథానాయికగా నటించింది కానీ ఈ సినిమా పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. పైగా దాదాపు ఐదు సంవత్సరాల సినీ కెరియర్లో రెండు చిత్రాలు తప్ప మరో సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. అటు కథానాయికగా ఎదిగిన బాలీవుడ్ లో కూడా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే వచ్చాయి. 2019లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ 30 సినిమాతో మంచి బ్రేక్ అందుకున్న ఈమె.. ఆ తర్వాత ఒక్క సినిమాతో కూడా సక్సెస్ అందుకోలేకపోయింది.సూపర్ 30 తరువాత బాలీవుడ్ లో తూఫాన్, బాట్లా హౌస్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ వరుస పరాజయాలే పలకరించాయి. ఇక ఇప్పుడు సన్నాఫ్ సర్దార్ 2లో కూడా నటించింది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బస్ పెద్దగా లేకపోవడం వల్ల ఓపెనింగ్స్ రాలేదు. టికెట్ పై 50% ఆఫర్ పెట్టినా కూడా తొలిరోజు థియేటర్లలో జనం కనిపించకపోవడం, పైగా డివైడ్ టాక్ రావడంతో కలెక్షన్లు కూడా సాధించలేకపోయింది. దాంతో వారంలోపే డిజాస్టర్ మూవీగా తేలిపోయింది ఈ సినిమా.ప్రస్తుతం ఈమె ఆశలన్నీ అడివి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాపైనే ఉన్నాయి. సాధారణంగా అడివి శేష్ సినిమాలు అంటే మంచి కంటెంట్ తో వస్తాయని అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఆయన నుంచి వచ్చిన గూఢచారి , హిట్ 2 వంటి చిత్రాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మొదట ఈ సినిమాలో శృతిహాసన్ కథానాయికగా ఎంపిక అయ్యి.. కొంత భాగం షూటింగ్ కూడా పూర్తి చేశారు. కాకపోతే శృతిహాసన్ వరుస సినిమాల బిజీ షెడ్యూల్స్ కారణంగా ఈ సినిమాకి డేట్ కేటాయించలేకపోయింది. ఫలితంగా సినిమా నుండీ తప్పుకుందని అడివి శేషు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఇప్పుడు ఆ ఛాన్స్ మృణాల్ ఠాకూర్ కి వచ్చింది. మరి ఈ సినిమాతో నైనా కం బ్యాక్ ఇస్తుందా? ఒకవేళ ఈ సినిమా బెడిసి కొడితే ఇక బుట్ట సర్దాల్సిందేనా ? అనే అనుమానాలు కూడా ఫిలిం ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మరి ఈ ఒక్క సినిమాపై ఆశలు పెట్టుకున్న మృణాల్ కి ఎలాంటి ఫలితం లభిస్తుందో చూడాలి.

## ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం 'విశ్వంభర'కు శాపంగా!




సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్య పడలేదు. ఆ తర్వాత వేసవి సహా పలు మాసాలు రిలీజ్ పరంగా తెరపైకి వచ్చాయి. ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం విశ్వంభరకు శాపంగా మారిందా? మెగాస్టార్ సినిమా విడుదల వాయిదాకు ఈ వార్ ప్రధాన కారణమా? అంటే అవుననే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిరంజీవి కథనా యకుడిగా వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర రెండేళ్ల క్రితం ప్రారంభమైంది. కానీ ఇంత వరకూ ఆ సినిమా రిలీజ్ అయింది లేదు. సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్య పడలేదు. ఆ తర్వాత వేసవి సహా పలు మాసాలు రిలీజ్ పరంగా తెరపైకి వచ్చాయి.ఇదా అసలు కారణం: కానీ అదంతా ప్రచారం వరకే పరిమితమైంది. ఆ తర్వాత కొన్ని రోజులకు సోషియా ఫాంటసీ సినిమా కావడంతో సీజీ , వీఎఫ్ ఎక్స్ పనుల కారణంగా రిలీజ్ ఆలస్యమవుతోంది? అన్న అసలు కారణంగా తెరపైకి వచ్చింది. సాధారణంగా టెక్నికల్ అంశాలున్న సినిమా రిలీజ్ కు సమయం ఎక్కువగానే పడుతుంది. రెగ్యులర్ సినిమాల్లా వీటిని రిలీజ్ చేయడం సాధ్యపడదు. వర్క్ అంతా పర్ఫెక్ట్ గా ఉండాలి. ఔట్ పుట్ విషయంలో పూర్తి సంతృప్తి ఉండాలి. అప్పుడే రిలీజ్ కు ఛాన్స్ ఉంటుంది. అడుగడుగునా అవరోధాలు: ఈ విషయంలో దర్శకుడు వశిష్ట మరింత శ్రద్ధగా పని చేస్తున్నారు. అన్నయ్య నమ్మి ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవాలని శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారు. అయితే తానెంత శ్రమించినా దైవం కూడా ఓ చిన్న చూపు చూడాలి. కానీ ఈ విషయంలో వశిష్టకు అవరోధాలు తప్పడం లేదు. ఈ సినిమాకు సంబం ధించిన సీజీ, వీఎఫ్ ఎక్స్ పనులు చాలా కంపెనీలకు ఇచ్చారు. రకరకాల కంపెనీలు వివిధ అంశాలపై పని చేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రధాన బాధ్యతలు ఇరాన్ కు చెందిన ఓ ప్రఖ్యాత కంపెనీకి అప్ప గించారు. మరో పాట పెండింగ్ లో: కానీ అదే సమయంలో ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయాయి. ఆ కారణంగా నాలుగు నెలల సమయం వృద్ధాగా పోయింది. దాంతో పాటు డబ్బు కూడా వృధా ఖర్చుగా మారింది. ఆ తర్వాత అవే పనులు కెనడాకు చెందిన మరో కంపెనీకి అప్పగించారుట. ప్రస్తుతం సీజీ పనులు కెనడా లో జరుగుతున్నట్లు వశిష్ట తెలిపారు. అలాగే సినిమాకు సంబంధించి మరో పాట చిత్రీ కరించాల్సి ఉందిట. ఆ పాట ఈనెల 25 నుంచి చిత్రీకరించనున్నారు. కొంత ప్యాచ్ వర్క్ కూడా పూర్తి చేయ ల్సి ఉందిట. ఇవన్నీ పూర్తయిన తర్వాత ఫైనల్ ఔట్ పుట్ చూసుకున్న అనంతరమే రిలీజ్ తేదీని పక్కాగా ప్రకటించే అవకాశం ఉందని వశిష్ట మాటల్ని బట్టి తెలుస్తోంది.

## ప్రపంచ రికార్డ్ బ్రేక్ చేసిన దీపిక.. ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డ్!



ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టే కొత్తవాళ్లను మొదలుకొని సీనియర్ స్టార్ సెలబ్రిటీల వరకు చాలామంది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈ సోషల్ మీడియా ఖాతాల ద్వారా తమకు సంబంధించిన ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకుంటున్నారు. అలాగే ప్రమోషనల్ వీడియోలు కూడా షేర్ చేస్తూ.. ఒకవైపు ఆర్థికంగా ఎదుగుతూనే.. మరొకవైపు అరుదైన రికార్డులు కూడా క్రియేట్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనే కూడా చేరిపోయింది. ఈమె చేసిన ఒక్క రీల్ ఏకంగా ప్రపంచ స్థాయి రికార్డును బ్రేక్ చేయడమే కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డు అందుకుంది దీపిక పదుకొనే.అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా దీపికా పదుకొనే హిల్టన్ అనే హొటల్ యాడ్ కోసం పనిచేసింది. ఈ యాడ్ కు సంబంధించిన వీడియోని ఆమె తన సోషల్ మీడియా ఖాతా ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. అయితే ఈ రీల్ షేర్ చేసిన 8 వారాలలోనే.. ఏకంగా 1.90 బిలియన్ల(190 కోట్ల )వ్యూస్ వచ్చాయి. దీంతో ఇది ప్రపంచంలోనే అత్యధిక వ్యూస్ రాబట్టిన రీల్ గా రికార్డ్ సృష్టించింది. అయితే ఇప్పటివరకు ఈ రికార్డు హార్దిక్ పాండ్య (1.6 బిలియన్లు)పై ఉండేది ఇప్పుడు ఆ రికార్డును దీపికా పదుకొనే బ్రేక్ చేసింది. ఇకపోతే దీపిక పదుకొనేకి ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారుగా 80 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు.ఇదిలా ఉండగా మరోవైపు ఈ అరుదైన రికార్డును అందుకోవడంతో దీపికాపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అందులో భాగంగానే కొంతమంది ఫాలోవర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఒక నెలలో రెండు బిలియన్ వీక్షణలు సాధించడం మామూలు విషయం కాదు అని ఒక నెటిజన్ కామెంట్ చేస్తే.. మరొక నెటిజన్ 1.9 బిలియన్ అంటే ఎంత? నేను మొదటిసారి బిలియన్ వీక్షణాలను చూశాను అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఇంకొక అభిమాని ఇది కేవలం ఒక ఆడ్ మాత్రమే.. ఇక మీరే ఊహించండి.. ఒక ప్రకటనకే దీపిక ఇంత వైరల్ అయింది అంటే.. ఆమె నిజంగా ఎంత ఐకానిక్ అని ఆలోచించండి అంటూ.. ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

## తెలుగు సినిమాలో జాక్వెలిన్, ట్విస్ట్ ఏంటంటే..!



శ్రీలంక బ్యూటీ అయినప్పటికీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కి ఇండియాలో మంచి ఫాలోయింగ్ దక్కింది. దశాబ్ద కాలంగా బాలీవుడ్‌లో తెగ సందడి చేస్తూనే ఉంది. రియాల్టీ షో లు, స్టేజ్ షోలు, సినిమాలు ఇలా చెప్పుకుంటూ పోతే జాక్వెలిన్ ఇండియన్ ప్రేక్షకుల కోసం చాలానే చేసింది. సిడ్నీ విశ్వ విద్యాలయం నుంచి మాస్ కమ్యూనికేషన్స్‌లో పట్టా తీసుకున్న జాక్వెలిన్ శ్రీలంకలో మొదట టెలివిజన్ రిపోర్టర్‌గా పని చేసింది. ఆ తర్వాత మోడల్‌గా మారి, 2006లో మిస్ యూనివర్స్ శ్రీలంక కిరీటాన్ని గెలుచుకోవడం ద్వారా ఆమె కెరీర్ మొత్తం మారింది. 2006లో మిస్ యూనివర్స్ కి గాను లంక నుంచి ప్రాతినిధ్యం వహించడం ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. 2009లో ఇండియాలో మోడల్‌గా జాక్వెలిన్ కెరీర్‌ను ఆరంభించింది. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకోకుండా భారీ విజయాలను దక్కించుకుంది. 2011లో మర్డర్ 2 లో మంచి పాత్రను చేయడం ద్వారా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. హౌస్‌ఫుల్ 2 సినిమాతో 2012లో సూపర్ హిట్‌ను దక్కించుకోవడంతో పాటు, కమర్షియల్‌గా పెద్ద హీరోయిన్ అనే పేరును సొంతం చేసుకుంది. రేస్ 2 లో గ్లామర్ డాల్‌గా, కిక్ లో మంచి నటిగానూ మెప్పించింది. బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్‌లోనూ ఈమె నటిగా మెప్పించింది. విక్రాంత్ రోనా సినిమాతో కన్నడ ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకులను మెప్పించింది. జాక్వెలిన్ ఐటెం సాంగ్స్‌కి పెట్టింది పేరు అనే విషయం తెల్సిందే. ఆ మధ్య పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమాలో ముఖ్య పాత్రను జాక్వెలిన్ తో చేయించేందుకు చర్చలు జరుగుతున్నాయి అంటూ వార్తలు వచ్చాయి.కొన్ని కారణాల వల్ల పవన్ మూవీ వీరమల్లులో నటించే అవకాశం దక్కలేదు. బాలీవుడ్‌లో ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాక్వెలిన్ చేతిలో మరో రెండు మూడు సినిమాలు సైతం ఉన్నాయి.

## తారక్ లైనప్ అంతా గజిబిజీ..
# వార్ 2 తర్వాత ఏంటి



వరుస సినిమాలు లైన్ లో పెట్టిన ఆయన.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ సినిమా షూటింగ్ లో ఉన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీ బిజీగా ఉన్నారు. వరుస సినిమాలు లైన్ లో పెట్టిన ఆయన.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ సినిమా షూటింగ్ లో ఉన్నారు. ఇక త్వరలోనే ఆయన లీడ్ రోల్ లో నటించిన బాలీవుడ్ సినిమా వార్ 2 ప్రమోషన్ లను కూడా ప్రారంభించనున్నారు. ఈ రెండు ప్రాజెక్ట్ లు మినహాయిస్తే, ఎన్టీఆర్ కు ఇంకా క్రేజీ లైనప్ ఉంది. కానీ ఇందులో ఏది ముందుగా పట్టాలెక్కిస్తారా అనేది కన్ ఫ్యూజన్ గా ఉంది. ఏది ముందు సెట్స్ మీదకు వెళ్తుందో అర్థం కావడం లేదు. ఈ క్రమంలోనే తారక్ త్వరలోనే వార్ 2 సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటారు. ఈ ప్రమోషన్స్ లో ఆయన లైనప్ గురించి ఏమైనా క్లూ ఇస్తారా చూడాలి.అయితే వార్ 2 ప్రమోషన్ లో భాగంగా తారక్ పాల్గొనే ప్రెస్ మీట్ లలో ఆయనకు లైనప్ గురించి అనేక ప్రశ్నలు ఎదురయ్యే ఛాన్స్ ఉంది. తారక్ ను దేవర 2తో పాటు అతని ఇతర చిత్రాల గురించి అడగవచ్చు. అయితే దేవర 2 ఇప్పటికే కన్ఫార్మ్ అయ్యింది. దర్శకుడు కొరటాల శివ కూడా స్క్రిప్ట్ పై పని చేస్తున్నట్లు సమాచారం. దీనితోపాటు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మురుగన్ అనే మైథలాజికల్ సినిమాకు కూడా ఎన్టీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆయన ప్రాజెక్టుల్లో ఈ సంవత్సరం చివరి నాటికి ప్రశాంత్ నీల్ చిత్రాన్ని కంప్లీట్ చేయాలని ఎన్టీఆర్ టార్గెట్ గా పెట్టుకున్నారు. తర్వాత దేవర 2 సినిమాను ప్రారంభించి, ఆపై త్రివిక్రమ్ సినిమాపై దృష్టి పెడతారని తెలుస్తోంది. అయితే ఇక్కడ త్రివిక్రమ్ సినిమా గురించి స్పష్టత లేదు. మరోవైపు తారక్.. జైలర్ ఫేమ్ దర్శకుడు నెల్సన్ తో ఓ సినిమా చేయనున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. ఇవే కాకుండా అమరన్ దర్శకుడితోనూ చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అలాగే వార్ 2 రిలీజ్ తర్వాత, ఎన్టీఆర్ కు బాలీవుడ్ నుండి కూడా మరికొన్ని ఆఫర్లు రావొచ్చు. కాబట్టి, అతను తన తదుపరి ప్రాజెక్టులపై జాగ్రత్తగా ముందుకెళ్లాల్సి ఉంటుంది. ఏదైమైనా వార్ 2 ప్రమోషన్ల సమయంలో తారక్ అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఓ క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది.

## త్రిబంధారి బర్బరిక్ వచ్చేస్తోంది.. గెట్ రెడీ!




తెలుగు చిత్ర పరిశ్రమలో భిన్నమైన కథాంశాలతో, విభిన్నమైన ప్రెజెంటేషన్‌తో ప్రేక్షకుల మదిలో నిలిచే సినిమాలు అప్పుడప్పుడూ వస్తుంటాయి. అలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాల్లో తాజాగా మంచి హైప్ సంపాదించుకుంటున్న చిత్రం త్రిబంధారి బర్బరిక్. మొదటి గ్లింప్స్ నుంచే ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా సత్యరాజ్ లాంటి లెజెండరీ యాక్టర్ ప్రధాన పాత్రలో నటించడం సినిమాపై అంచనాలు పెంచింది. బాహుబలి లో కట్టప్పగా అందరినీ మెప్పించిన సత్యరాజ్, ఈసారి బర్బరిక్ పాత్రతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు. చిత్ర యూనిట్ విడుదల చేసిన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రతిదీ కూడా మంచి ఆదరణ తెచ్చుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన స్పెషల్ సాంగ్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ పాటలో ఉదయ భాను గ్లామర్ లుక్, రాహుల్ సిప్లిగంజ్ వాయిస్, ఇన్ఫ్యూషన్ బ్యాండ్ మ్యూజిక్‌తో పాటకు అదనపు ఆకర్షణ వచ్చింది. ఈ స్పెషల్ నెంబర్ సినిమాపై మరింత హైప్ ను తీసుకువచ్చింది. ఇలాంటి బజ్ మధ్య, మేకర్స్ సినిమాను ఆగస్టు 22న గ్రాండ్ గా విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇంకొద్ది రోజుల్లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నందున ప్రమోషన్లను వేగవంతం చేయబోతున్నామని నిర్మాతలు చెబుతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రోమో తో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో, సినిమా విడుదల కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరికొన్ని డేస్ లోనే కొత్త అప్‌డేట్స్ అందించబోతున్నారని సమాచారం.త్రిబంధారి బర్బరిక్ సినిమాలో ప్రముఖ నటులు సత్యరాజ్, సత్యం రాజేష్, వశిష్ఠ ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్టా రాజేంద్రన్, మేఘనా తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో ఉదయ భాను నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుండడం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చేలా ఉంది. ఆమె క్యారెక్టర్ స్టోరీలో మరింత థ్రిల్ కలిగించనుందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకు కథ, దర్శకత్వ బాధ్యతలు మోహన్ శ్రీవత్సా వహించారు. విజయ్‌పాల్ రెడ్డి ఆదిధాల నిర్మాణంలో వనర సెల్యులాయిడ్ బ్యానర్ పై తెరకెక్కింది. మారుతి టీమ్ ప్రొడక్ట్‌గా ఇది ప్రెజెంట్ అవుతోంది.

*GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,* SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.